క్లుప్తంగా

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం


గ్రామ సభలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

దొర్నిపాడు: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అని, వాటిని ప్రోత్సహించొద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ సూచించారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభను నిర్వహించారు. అమ్మిరెడ్డినగరంలో ఆమె మాట్లాడుతూ బాలికలను మంచిగా చదివించి బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


రామసుబ్బారెడ్డి సన్మానిస్తున్న సర్పంచ్ మేర్వ చిన్న నరసింహ్మారెడ్డి

శిరివెళ్ల: మండల పరిధిలోని కామినేనిపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి యర్రగుంట్ల 2వ సచివాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు, గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహ్మారెడ్డి ఆధ్వర్యంలో రామసుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆనందరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వన్య ప్రాణులకు హాని తలపెట్టొద్దు


నర్సాపురం మెట్ట వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

రుద్రవరం: వన్యప్రా ణులకు హానీ తలపెట్టవద్దని ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసరెడ్డి, రాణెమ్మ కోరారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా బుధవారం అటవీ అధికారులు నర్సాపురం మెట్ట వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వన్య ప్రాణుల ఆవాసాలను సంరక్షించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు నరసింహ్మారెడ్డి, సురేంద్రగౌడ్, ఠాణాదార్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలి


గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న మహిళలు

నంద్యాల(న్యూటౌన్): నూతన మద్యం పాలసీని సవరణ చేసి మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలని ఏపీ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి రజిత డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానం వల్ల మద్యం ఏరులై పారే అవకాశ ముందన్నారు. బేగం, లక్ష్మీదేవి, షమీనా,లత, అరుణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి


ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

నంద్యాల(న్యూటౌన్): మున్సిపల్ పాఠశాల్లో సబెక్టుల టీచర్ల కొరత ఎక్కువగా ఉందని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించి ఆ కొరతను తీర్చాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీవీ ప్రసాద్, సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంఈఓ కార్యాలయం వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమ నిర్వహించారు. వారు మాట్లాడుతూ అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు,హెచ్‌ఎం,ఎంఈఓలకు ప్రమోషన్స్ కల్పించాలన్నారు.ఈ నెల 17వ తేదీన మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. సత్యప్రకాష్,బాబా ఫకృద్దీన్,వెంకటేశ్వర్‌రెడ్డి,చంద్రశేఖర్,శిఖామణి పాల్గొన్నారు. .


కొత్తపల్లెలో క్లాప్ మిత్రలను సన్మానిస్తున్న దృశ్యం


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


విద్యుత్‌శాఖ కార్యాలయంలో..


గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం

నంద్యాల/(అర్బన్)(రూరల్)/నంద్యాల(న్యూటౌన్): మహాత్మాగాంధీ 155వ జయంతిని నంద్యాల పట్టణంలో బుధవారం నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వార్డు సచివాలయాలు, విద్యాసంస్థల్లో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి సేవలను కొనియాడారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి..
బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి స్వేచ్ఛా వాయువులను అందించిన మహాత్మగాంధీజీ, జైజవాన్ జై కిసాన్ నినాదాలతో ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు కృషి చేసిన లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, కమిషనర్ నిరంజన్ రెడ్డి, విద్యుత్‌శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ప్రియదర్శిని నివాళులర్పించారు. అసిస్టెంట్ ఎంహెచ్‌ఓ డాక్టర్ అంకిరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని కొత్తపల్లె గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఎంపీడీఓ సుగుణశ్రీ, ఈఓఆర్‌డీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన నివాళులర్పించారు. అనంతరం క్లాప్ మిత్రలను సన్మానించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రియదర్శిని, డిప్యూటీ తహసీల్దార్ రామసంజీవరావు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య ఆధ్వర్యంలో నాయకులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.


గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

- పీఆర్‌టీయూ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు రామఫక్కీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణారావు, వేణుగోపాల్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, హుసేన్‌సాహెబ్, శ్రీనివాసులు, శివప్రసాద్, రఘు, మునిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..
ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. రాష్ట్ర అకడమిక్ కమిటీ సభ్యులు సాంబశివుడు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా అదనపు కార్యదర్శి మల్లెల పుల్లయ్య, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, అవుల మునిస్వామి, శిరివెళ్ల మండల శాఖ ప్రధాన కార్యదర్శి నగిరి వెంకటేశ్వర్లు, గడివేముల మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఏపీసీపీఎస్‌ఈఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామనరసింహ ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని మహాత్ముడి విగ్రహానికి నివాళులర్పించారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో:
స్థానిక ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు, నాయకులు సుబ్బయ్య, గంగుల శ్రీనివాసరెడ్డి, ఎంసీ తిరుపతయ్య, వెంకటరమణ, శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు.


గాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న పోలీసులు


గుండుపాపలలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు


గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, అధికారులు, నాయకులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ తులసమ్మ

జాతిపిత ఆశయాలను సాధించాలి

- ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి

ఆళ్లగడ్డ: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను యువత సాధించాలని నంద్యాల ఆర్డీఓ మల్లిఖార్జునరెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ, దివంగత ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం నియోజవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ గాంధీ, శాస్త్రీల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీఓ మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారకుడైన జాతిపిత త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. అనంతరం ఆళ్లగడ్డ రెవెన్యూ సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రైవేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు అమీర్‌బాషా గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.


గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి

రుద్రవరం: మండలంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ వరప్రసాదు, ఏఎస్‌ఐ భూపాల్‌రెడ్డి పోలీస్ సిబ్బంది గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బాలస్వామి, ఏఓ వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షఫ్రక్ తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దొర్నిపాడు: మండలంలోని అన్ని పంచాయతీల్లో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండుపాపలలో నిర్వహించిన కార్యాక్రమంలో గాంధీ త్యాగాలను ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమాలలో జెడ్పీటీసీ శకుంతల, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటనారయణ, గోపవరం కాశీవిశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: మండలంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ సలాం, ఎంపీపీ నాయక్ వసీం, ఉప సర్పంచ్ ఇంతియాజ్, దేవస్థానం మాజీ చైర్మన్ దాదిరెడ్డి తిమ్మరాయుడు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : మండలంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక చెత్త సంపద షెడ్ ఆవరణలో గాంధీ చిత్ర పటానికి, ఇంజేడు గ్రామ సచివాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగులు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గాంధీ కలలను సాకారం చేశారని ఈ సందర్భంగా ఎంపీపీ గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు మేకల ఓబులేస్, జైనాబీ, ఉప సర్పంచ్ మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏపీఓ రవిప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చాగలమర్రి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, పోలీసు స్టేషన్, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, స్వర్ణకారుల సంఘం, బీసీ సంఘాలు బుధవారం జాతీపిత మహాత్మాగాంధీ, దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, ఈఓపీఆర్‌డీ తాహీర్ హుసేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రుడు గాంధీ, శాస్త్రీల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓలు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కోటయ్య, బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం విజయలక్ష్మీ ఆధ్వర్యంలో శాస్త్రీ, గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వి.లక్ష్మణబాబు స్థానిక గాంధీ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో సర్పంచ్ గోవిందయ్య, ఏఓ రాజేంద్రప్రసాద్, ఏపీఓ నిర్మల, ఆర్య వైశ్య సంఘం నాయకులు మల్లికార్జున, నాగభూషణం, శివప్రసాద్, బచ్చు శ్రీనివాసులు, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న ఎంపీపీ వీరభద్రుడు

- మేజర్ గ్రామ పంచాయితీ చాగలమర్రి కార్యాలయంలో బుధవారం ఈఓపీఆర్డీ తాహీర్ హుసేన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ, శాస్త్రి సేవలను ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దన్నగారి తులసమ్మ గుర్తు చేశారు.

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రులు

శిరివెళ్ల: మండలంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయాలలో ఈ నెల 3వ తేదీ నుంచి దేవీ శరన్నవ రాత్రులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శిరివెళ్ల, యర్రగుంట్ల, వీరారెడ్డిపల్లెలోని ఆలయాలలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 12వ తేదీ వరకు అమ్మవారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో 3వ తేదీన అన్నపూర్ణాదేవీ అలంకారంలో, 4న వరలక్ష్మీ, 5న శ్రీ వైష్ణవిదేవీ, 6న రాజరాజేశ్వరి దేవీ, 7న స్కందమాతదేవీ, 8న లలితా దేవీ, 9న సరస్వతీదేవీ అలంకారాలలో అమ్మవారు దర్శనమిస్తారు. 10వ తేదీన దుర్గాదేవీ, 11న మహిషాసుర మర్ధన, 12న వాసవీమాత దేవీ అలంకారంలో దర్శన మిస్తారు. 13న తేదీన వసంతోత్సవంతో వేడుకలు ముగుస్తాయి.


వాసవీ కన్యకా పరమేశ్వరీ

అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల స్వాధీనం

చాగలమర్రి: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు చాగలమర్రి ఎస్‌ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు మండలం, దేవగుడి, చౌడురు గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు మైలవరం గ్రామ సమీపంలోని పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో తీసుకొచ్చి చాగలమర్రి గ్రామ పరిసర ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. స్థానిక కులూరు రస్తా వద్ద మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.


చాగలమర్రి పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

మహాత్మా..మన్నించు!

- పట్టణంలో జోరుగా మాంసం విక్రయాలు
- జంతువధ నిషేధాన్ని అరికట్టలేని మున్సిపల్ అధికారులు

నంద్యాల(రూరల్): గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం జంతు వధను నిషేధించింది. పట్టణంలో కూడా మాంసం దుకాణాలు మూసివేయాలని, జంతు వధ చేయరాదని మున్సిపల్ అధికారులు పత్రికా ప్రకటన చేశారు. అయితే అమలులో మాత్రం విఫలమయ్యారు. బుధవారం పట్టణంలో పలు ప్రాంతాల్లో యథేచ్ఛగా జంతు వధలు, మాంసం విక్రయాగా సాగాయి. అయినా యంత్రాంగం పట్టించుకోకపోవడంతో గమనార్హం.


పట్టణంలో మాంసం విక్రయాలు

అలరించిన భక్తి రంజని

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై హైదరాబాద్‌కు చెందిన స్వరరాగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ వారి భక్తిరంజని కార్యక్రమం భక్తులను అలరించింది. కార్యక్రమంలో శంభో శివశంభో, శివుని శిరస్సుపై చిందులాడేను, గంగాధరాయ నమః, నీ దయమాపై చూపరాదా, హర హర శంభో శంకర తదితర గీతాలకు వీణధారి, శ్రీవల్లి, లలిత, లయమాధురి, శృతిమాధురి తదితరులు ఆలపించారు.



భక్తి గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

రాయితీపై శనగ విత్తనాలు

ఉయ్యాలవాడ : రబీ సీజన్‌లో సాగు చేయనున్న పప్పుశనగ రాయితీ విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయనున్నట్లు ఏఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఈ నెల 3వ తేదీ నుండి ఆయా రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఎకరాకు 20 కిలోల నుంచి గరిష్ఠంగా 5 ఎకరాల్లోపు రైతులకు 2 క్వింటాళ్ల విత్తనాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. సబ్సిడీపోను క్వింటాంకు రూ. 7,050 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఆలయ పరిశుభ్రతకుసహకరించాలి

బండిఆత్మకూరు: ఓంకారం ఆలయ పరిసరాలలో మొక్కలు పెంచి, సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి జెడ్ నాసిర్‌జా కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత కోసమే, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఆలయ పరిసరాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న అంగళ్లకు నోటీసులు ఇచ్చామన్నారు.

గోకులం షెడ్లకు 64 దరఖాస్తులు

జూపాడుబంగ్లా: మండలంలోని 12 పంచాయతీలకు గానూ మంజూరై 25 గోకులం షెడ్లకు 64 దరఖాస్తులు అందాయని ఏపీఓ గౌరీబాయి, ఈసీ నజీర్‌బాషా తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ చివరిగడువు ప్రకటించకపోవడంతో దరఖాస్తులు వస్తూనే ఉన్నాయన్నారు. విచారణ చేసి అర్హులైన వారిని ఎంపికచేసి త్వరలో వారికి గోకులం షెడ్లు మంజూరు చేస్తామన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని దీక్ష

నంద్యాల(న్యూటౌన్): విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, సీఐటీయూ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు సాధించడం కోసం 64 మంది సీపీఐ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామ చేశారని, విద్యార్థి, యువజన నాయకులు 32 మంది బలిదానం చేశారని గుర్తు చేశారు. తులు 20 వేల ఎకరాలకు పైగా త్యాగం చేశారన్నారు. 1400 రోజులుగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కార్మిక సంఘాలు పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నాయకులు బాలకృష్ణ, ఏసురత్నం, శ్రీనివాసులు, బాలవెంకట్ పాల్గొన్నారు.


దీక్షల్లో మాట్లాడుతున్న సుంకయ్య

నంద్యాలకు బయలుదేరిన మహానందీశ్వరుడు

మహానంది: మహానందిలో కొలువైన గంగ, కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి దంపతులు బుధవారం నంద్యాలకు బయల్దేరారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నంద్యాలలోని బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. ముందుగా స్థానిక అలంకార మండపంలో ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, ఉప ప్రధాన అర్చకులు వనిపెంట జనార్ధనశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాల మధ్య నంద్యాలకు బయలుదేరి వెళ్లారు.


మహానంది నుంచి నంద్యాలకు వెళ్తున్న మహానందీశ్వర దంపతులు

ఉపాధి పనుల ప్రణాళిక రూపొందించండి

ఉయ్యాలవాడ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025–26 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన ప్రణాళికలకు గ్రామ సభల తీర్మానాలు ఎంతో అవసరమని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీల్లో గ్రామ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఇంజేడు గ్రామసచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించి ఈ ఏడాది డిసెంబర్ చివరికి క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన పనులను గుర్తించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రవిప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌బాబు, గ్రామ సర్పంచ్ జైనాబీ, ఉప సర్పంచ్ మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవలకు సత్కారం

ఉయ్యాలవాడ : స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, సర్పంచ్ మేకల ఓబులేస్‌లు శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.